క్లుప్తంగా

ఆర్థిక సాయం

భూపాలపల్లి రూరల్: మండలంలోని నాగారం గ్రామానికి చెందిన మోతే ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేశ్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కల కోటి మహేందర్ శుక్రవారం పరామర్శించి రూ.4వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా టీచర్ల దినోత్సవంగా ప్రకటించడంపై హర్షం

మల్హర్: ప్రతీ సంవత్సరం జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించడంపై యూత్ కాంగ్రెస్ నాయకులు కేసారపు సురేందర్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సావిత్రి భాయ్ పూలె స్త్రీ విద్య కోసం పాటుపడి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. వివక్ష, విద్య, సామాజిక సంస్కరణలపై దృష్టి సారించారని తెలిపారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని ధర్నా



వెంకటాపురం(కె): మండల కేంద్రం నుంచి ఎదిర పంచాయతీ వరకు నిర్మిస్తున్న ఆర్అండ్బీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ ఆదివాసీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ సెంటర్లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఆర్అండ్బీ రోడ్డు నిర్మాణ పనులను చేస్తున్న పనులు నేటి వరకు పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నాడని అన్నారు. కుంగిన బ్రిడ్జి పరిశీలించి వస్తున్న ఆర్అండ్బీ ఎస్ఈ విషయం తెలుసుకొని ఆందోళన కారులతో మాట్లాడారు. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు చేపడతామని హామీ ఇవ్వటంతో ఆందోళనకారులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఉయిక శంకర్, పూనెం సాయి, కోర్సా నర్సింహామూర్తి తదితరులు ఉన్నారు.

'ఇళ్ల స్థలాల కేటాయింపులో నిర్లక్ష్యం'



ఎస్ఎస్తాడ్వాయి: మండలంలోని కాటాపూర్లోని 109 మంది పేదలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టాలిచ్చిన ఇంటి స్థలాలను కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మాజీ జెడ్పీ చైర్పర్సన్, నియోజక వర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ఆరోపించారు. శుక్రవారం మండలంలోని కాటాపూర్లో పేదలకు పట్టాలు ఇచ్చిన స్థలాన్ని ఆమె పార్టీ నాయకులతో కలిసి సందర్శించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామసభలు ఏర్పాటు చేసి అన్ని వర్గాల పేదలను గుర్తించి రెవెన్యూ అధికారులు అప్పటి మంత్రిగా పని చేసిన సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా పట్టాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడస్తున్నా పట్టాలిచ్చిన ఇంటి స్థలాలకు హద్దులు చూపి ఇప్పటి వరకు కేటాయించలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లాలయ్య, మాజీ సర్పంచులు పులి నర్సయ్య, గౌరమ్మ, నాయకులు దిడ్డి మోహన్రావు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ బదిలీ

వాజేడు: మండలంలో డిప్యూటీ తహసీల్దార్గా పని చేస్తున్న రాహుల్ చంద్రవర్మ ఏటూరు నాగారం మండలానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. ఆయన స్థానంలో వెంకటాపురం డిప్యూటీ తహసీల్దార్ను వాజేడుకు బదిలీ చేశారు. త్వరలోనే విధుల్లో చేరనున్నట్లు సమాచారం.

యువత ముందుకు రావాలి



ములుగు రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పోరాడేందుకు యువత ముందుకు రావాలని మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు అన్నారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన తోటకూర శ్రీకాంత్ తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కాగా సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. దిలీప్, అనిల్రెడ్డి, కానుగంటి సతీశ్, నాగరాజు, సంపత్, ప్రదీప్, హైమద్పాషా, రాజశేఖర్ పాల్గొన్నారు.

సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

రేగొండ: మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



భూపాలపల్లి అర్బన్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



మహదేవపూర్లోని ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, అధికారులు, పలు సంఘాల ఆధ్వర్యంలో, పాఠశాలల్లో ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఆస్పత్రుల్లో నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

\- సాక్షి నెట్వర్క్



భూపాలపల్లి రూరల్: సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



భూపాలపల్లి రూరల్: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో నాయకులు



కాళేశ్వరంలో..



మహదేవపూర్ బాలుర పాఠశాలలో..



భూపాలపల్లి అర్బన్: సింగరేణి పాఠశాలలో..



భూపాలపల్లి రూరల్: పెదతూండ్ల పాఠశాలలో..



తాడిచర్లలో..



టేకుమట్ల: అంగన్వాడీ కేంద్రంలో..



కాటారం: కేక్ కట్ చేస్తున్న నాయకులు పుల్ల మల్లయ్య, దొడ్డి కిష్టయ్య

నేత్ర వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న సిబ్బంది

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లిలో లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నేత్ర వైద్య శిబిరాన్ని లయన్స్క్లబ్ జనరల్ సెక్రెటరీ, అప్తాల్మిక్ డాక్టర్ గుంటోజు వెంకన్న నిర్వహించారు. ఈ శిబిరంలో 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 45 మందిని ఆపరేషన్కు రిఫర్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు చేపించి, కంటి అద్దాలను సైతం అందించనున్నట్లు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

చిట్యాల: మండల కేంద్రంలో పద్మశాలి వీవర్స్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు కట్కూరి నరేందర్, మండల నాయకులు గూట్ల తిరుపతి, ఈగ కోటి, చింతకింది శ్రీనివాస్, కోక్కుల సదానందం, విశ్వం, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

మల్హర్: మండలంలోని కొయ్యూరు గ్రామంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి అక్క బొమ్మ వీరమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గురువారం పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. శుక్రవారం 160 మంది విద్యార్థులకు రూ.20వేల స్టీల్ ప్లేట్లను ట్రస్టు నిర్వాహకులు రిటైర్డు టీచర్ గంగిశెట్టి జగదీశ్వర్ ఇన్చార్జ్ హెచ్ఎం రాజేందర్ చేతులు మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. తల్లి పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి సమాజంలోని పేదలకు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడులను, స్టీల్ ప్లేట్లను అందించడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ డి సురేష్ బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్లేట్లు అందజేస్తున్న ట్రస్టు నిర్వాహకులు

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

చిట్యాల: మండల కేంద్రంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె శుక్రవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా హమాలీ సంఘం అధ్యక్షుడు సరిగోమ్ముల సురేశ్ మాట్లాడుతూ పౌర సరఫరాల కమిషనర్ హమాలీ రేట్లు రూ.26 నుంచి రూ. 29 పెంచి గత డిసెంబర్ నెల చివరిలో జీఓ విడుదల చేస్తామని చెప్పి ఇంత వరకు చేయలేదన్నారు. అలాగే బోనస్ రూ.7500 నుంచి రూ.10వేలు పెంచాలని, మహిళ కార్మికులకు రూ.6 వేల నుంచిరూ.10 వేలు, ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు ఆరెపల్లి సమ్మయ్య, ఎల్లయ్య, దాసారపు సాంబయ్య, కట్కూరి కుమార్, మొలుగూరి ఐలయ్య, ఆరేపల్లి శ్రీనివాస్, ముత్యాల మధు, గుర్రం నర్సయ్య, కట్కూరి శ్రీనివాస్, జన్నె సుమన్, సరిగోమ్ముల రాజేందర్, ఆరెపల్లి వినోద తదితరులు పాల్గొన్నారు.



గోదాం వద్ద సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులు

హెల్తీ విలేజ్, గుడ్గవర్నెన్స్పై శిక్షణ

కాటారం: మండలాల్లో హెల్తీ విలేజ్, గుడ్ గవర్నెన్స్ పెంపొందించి గ్రామాల సుస్థిర అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని నీతి అయోగ్, పిరమిల్ ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ప్రధాన్, భాగ్యమాన్ తెలిపారు. కాటారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండల స్థాయి సామర్థ్యం పెంపుదల కార్యక్రమంలో భాగంగా ఎల్ఎస్జీఓ(లోకలైజ్డ్ సస్టైనేబుల్ డెవలప్మెంట్ గోల్స్)థీమ్స్పై కాటారం, మహాముత్తారం మండలాల పరిధిలోని పలు శాఖల అధికారులకు శిక్షణ నిర్వహించారు. నీతిఆయోగ్, పిరమిల్ ఫౌండేషన్ ద్వారా హెల్తీ విలేజ్, గుడ్గవర్నెన్స్పై శిక్షణ అందజేసినట్లు ఆర్పీలు తెలిపారు. సుస్థిర అభివృద్ధి అంశాలపై పంచాయితీరాజ్, వైద్యారోగ్యశాఖ, వ్యవసాయం, పశుసంవర్ధకశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, తాగునీటి సరఫరా తదితర శాఖల అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు బాలు, శ్రీనివాస్రావు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

మహాసభను విజయవంతం చేయాలి

● ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి

రేగొండ: ఫిబ్రవరి 7న హైదరాబాద్లో తలపెట్టిన వేయిగొంతులు లక్షడప్పుల ప్రదర్శన మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో చిలువేరు సంపత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోరుకునే ప్రతి ఒక్కరూ కళాకారుల సన్నాహక యాత్రకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు నోముల శ్రీనివాస్, మైస రమేష్, బట్టు శ్రీనివాస్, ఈర్ల రాంబాబు, జూపాక అశోక్, కాడపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల: పల్లెల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని లక్ష్మీపూర్తండా, చైన్పాక, జూకల్ గ్రామాల్లో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే చింతకుంట రామయ్యపల్లి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి, తిర్మలాపూర్లో రూ.10 లక్షల నిధులతో నూతన అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో రూ.17లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పశు వైద్యశాలను ప్రారంభించారు. అలాగే మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాల అందుతున్నాయని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ హేమ, ఎంపీడీఓ జయశ్రీ, ఏడీ వెంకన్న, ఏఈలు మహేందర్, తిరుపతి, అరుణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మాజీ జెడ్పీటీసీ ఓరం సమ్మయ్య, పులి తిరుపతిరెడ్డి, జిల్లా, మండల నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ, ఎండీ రాజ్మహ్మద్, రఫీ, దొడ్డి కిష్టయ్య, సర్వ శరత్, గుర్రపు తిరుపతిగౌడ్, కుమార్, వెంకన్న, రత్నాకర్ రెడ్డి, గణపతి, సుదర్శన్రెడ్డి, లక్ష్మన్, శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు మహేందర్ పాల్గొన్నారు.



చిట్యాల: జూకల్లో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: పేదలకు సీఎంఆర్ఎఫ్ వరమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం కల్పించిందన్నారు. కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, శిరుప అనిల్, ముంజాల రవీందర్, నాయకులు కొమురయ్య, అప్పం కిషన్, రాంనేని రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకరి రాంచంద్రయ్య పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కళాకారులు

భూపాలపల్లి రూరల్: ఉమ్మడి వరంగల్లోని కాళోజీ కళా క్షేత్రంలో ఉద్యమ, నిరుద్యోగుల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12న నిర్వహించే పాటలపల్లకి కార్యక్రమానికి జిల్లాలోని కళాకారులు, కవులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం రమేశ్ చంద్ర పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం వద్ద పాటలపల్లకి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇంగ్లిష్పై పట్టు సాధించాలి

చిట్యాల: విద్యార్థులు ఇంగ్లిష్పై పట్టు సాధించాలని ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మండల కన్వీనర్ నీలిమా రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్–ఒలింపియాడ్ ఇంగ్లిష్ ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంగ్లిష్ భాషా గ్లోబల్ భాషా అని దానిపై పరిణితి అలాగే పట్టు సాధించడంపై అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అనంతరం ఇంగ్లిష్ ఉపన్యాస పోటీల నిర్వహించగా జడలపేట ఉన్నత పాఠశాలకు చెందిన వైష్ణవి ప్రథమ స్థానంలో, అలాగే చిట్యాల ఉన్నత పాఠశాలకు చెందిన పూజిత ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్ ఒలంపియాడ్ విభాగంలో జడలపేట ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీవాణి ప్రథమ స్థానంలో, జూకల్ ఉన్నత పాఠశాలకు చెందిన జంబుల సామిత్ ద్వితీయ నిలిచారు. అలాగే స్ట్రీమ్ రెండవ విభాగంలో చిట్యాల మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు బిందు, చరణ్తేజ్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కో–కన్వీనర్ బుర్ర సదయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రఘుపతి, కృష్ణ, రమేశ్, నూకల లింగయ్య, పావని, సమీరా, సూదం సాంబమూర్తి, శ్రీనివాస్తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంస పత్రాలతో విద్యార్థులు

అయ్యప్ప మాలధారులకు భిక్ష

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని హరిహర చతుర్రుప అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం అయ్యప్ప మాలధారులకు సురక్షా మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ గూటం రాంప్రసాద్ రెడ్డి, సమ్మిరెడ్డి, గూటం హరిప్రసాద్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు మహా భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ రాజబాబు, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



భిక్ష కార్యక్రమంలో పాల్గొన్న దాతలు